తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
23 మార్చి 2026
పేజీలు - 8
Follow :

## అండగా ప్రభుత్వం...

# అక్కున చేర్చుకున్న సీతక్క

### కారుణ్య నియామక పత్రాలు అందజేసిన మంత్రి సీతక్క



**కొత్తగూడ మార్చి 22 (జనంసాక్షి) :** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో గుండంపల్లి,ఎంచగూడ లోని బాధిత కుటుంబాలను పరామర్శించి అనంతరం కొత్తగూడ ఉమ్మడి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి కుమారుడు లిల్లీష్ నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. కుటుంబాలకు అండగా ప్రభుత్వం,ఐటీడీఏ పరిధిలో వివిధ కారణాలతో విధి నిర్వహణలో ఉంటూ అకాల మరణం చెందిన 17 మంది ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం ఆసరాగా నిలిచింది. ఇందులో భాగంగా, ప్రాథమికంగా ముగ్గురు లబ్ధిదారులకు మంత్రి స్వయంగా నియామక పత్రాలను అందజేసి వారిని అభినందించారు. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు అకాల మరణం చెందినప్పుడు వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో, వారికి భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ కారుణ్య నియామకాలను చేపట్టింది. బాధితులకు అండగా ఉండటమే మా ప్రభుత్వ ప్రాధాన్యత, అని స్పష్టం చేశారు. మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న తేజవత్ పద్మ, దయానా రావు చైతన్య లకు నియామక పత్రం అందజేయడం జరిగింది. నిబద్ధతతో పనిచేయాలని కొత్తగా విధుల్లో చేరబోతున్న అభ్యర్థులు విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని మంత్రి సీతక్క సూచించారు. కష్టపడి పనిచేసి తమ కుటుంబాలకు మంచి పేరు, గౌరవం తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

# ప్రజల ప్రాణాలు తీస్తున్న బెల్టు షాపులు

- సర్పంచ్ డైరెక్షన్‌లో నిర్వహణ
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ పోలీస్ శాఖ



**భీమిని, మార్చ్ 22 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బడిముబ్బడిగా మద్యం బెల్టుషాపులు వెలుస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులు కానీ పోలీసు అధికారులు కానీ పట్టించుకోక పోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో మద్యం బెల్టు షాపులు ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి. మండలంలోని చిన్న గుడిపేట గ్రామంలో కొత్తగా ఎన్నికైన సర్పంచు తన వ్యక్తుల ద్వారా కిరాణా షాపును నెలకొల్పి అందులో మద్యం బెల్ట్ షాపును నిర్వహిస్తున్నారు. ఇదే కాకుండా మరిన్ని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లుగా గ్రామపంచాయతీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మద్యం బెల్ట్ షాపులను నియంత్రించాల్సిన అధికారులు మామూలుగా తీసుకోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. సర్పంచ్ ఊరికి దూరంగా ఇంటి నిర్మాణం చేసుకొని అందులో పురుగుమందుల షాపును నిర్వహించడంతోపాటు దాని పక్కనే కిరాణా షాపును నెలకొల్పి ఆ కిరాణా షాపు ముసుగులో మద్యం తో పాటు మత్తు పదార్థాలను కూడా విక్రయిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ డెన్లో పేకాట కూడా నడుస్తున్నట్లు సమాచారం మరి పోలీసు అధికారులు ఇంత జరుగుతున్న దీనిపై దృష్టి సారించకపోవడం లోని అంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి. మద్యం బెల్ట్ షాప్ ముసుకులో ఏమేం జరుగుతుందో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మిగతా 9లో..

# అధనంగా వసూళ్లు!

- ఒక్కో సిలిండర్ పై రూ.30 నుండి రూ.50 వరకు వసూళ్లు
- నియమాలకు విరుద్ధంగా అక్రమ వసూళ్లకు తెరలేపిన గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు...
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సివిల్ సప్లై అధికారులు....

**మంగపేట, మార్చి 22(జనంసాక్షి) :** మంగపేట మండల కేంద్రంలోని ఓ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గత కొన్ని సంవత్సరాలుగా తమ ఇష్టానుసారంగా సిలిండర్ బిల్లు ల ధరల కంటే ఎక్కువ మొత్తంలో ప్రజల వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొద్ది రోజులుగా గ్యాస్ నిలువలు లేకపోవడంతో చేసేది ఏమీ లేక ఏజెన్సీ నిర్వాహకులు అడిగినంత ప్రజలు మూట చెపుతున్నారు. కొందరు ప్రజలు ప్రశ్నిస్తే వారిని సైతం టార్గెట్గా చేసుకొని సరైన సమయాల్లో సిలిండర్లను అందజేయకుండా కాలయాపన చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. సిలిండర్లపై అధికంగా ఎందుకు వసూలు చేస్తున్నారని వినియోగదారులు నేరుగా డెలివర్ బాయ్స్ ను ప్రశ్నించగా యాజమాన్యం సూచనల మేరకే తీసుకుంటున్నామని వారు తెలపడం గమనార్హం.



వార్త మెయిన్ 7లో



# భద్రకాళి బండ్, కాకతీయ మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి పనుల పరిశీలన

- అధికారులతో కలిసి పరిశీలించిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి
- భద్రకాళి బండ్, మ్యూజికల్ గార్డెన్ పనుల్లో వేగం పెంచాలి : ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి మార్చి 22 (జనం సాక్షి) :** వరంగల్ నగరాన్ని పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సోమవారం సిపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు మరియు సంబందిత అధికారులతో కలిసి సందర్శించారు.

వార్త మెయిన్ 7లో

# చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

### ఐఎఫ్టీయూ నాయకుల పిలుపు



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్టీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి యోగా ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం బ్రహ్మానందం మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా, శ్రమ దోపిడికి గురిచేసే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని నేడు హైదరాబాద్ లోని సెంట్రల్ లేబర్ కమిషనరేట్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల అమలును ఆపాలని డిమాండ్ చేశారు. దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం కోసం వీరమరణం పొందిన షాహిద్ భగత్ సింగ్, రాజగురు, కామ్రేడ్ సుఖ్ దేవ్ వర్ధంతి రోజైన మార్చ్ 23న హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 8 గంటల పనిని భవిష్యత్తులో 12 గంటలకు పెంచుతూ, శ్రమకు తగిన ఫలితాన్ని పొందలేని, పర్మనెంట్ చేయలేని, కనీస వేతనాలు, మెరుగైన సౌకర్యాలను కల్పించలేని, కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ పేరిట కార్మికులపై అదనపు పని భారాన్ని పెంచి, హక్కులను, స్వేచ్ఛను హరించివేస్తూ గాలి, నీరు, ఎలాంటి చట్ట బద్ధ హక్కులు, సౌకర్యాలు లేకుండా చేస్తూ, శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను నియమిస్తూ నయవంచనకు గురి చేసే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను బీజేపి ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయనున్నందున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి చరణ్, సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివరాత్రి భూమయ్య, పులిపాక రాములు, దుర్గం మల్లేష్, డి శ్రీనివాస్, రాజేష్ ఖన్నా, ఎల్లమ్మ, ఈశ్వరి, రాజేశ్వరి, లలిత, చిన్నక్క పాల్గొన్నారు.

## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, మార్చ్ 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మఒడి ప్రాజెక్టు మేనేజర్ హనుమండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని అన్నారు. కొనసాగింపుగా నేడు బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో, ఆకలి తీరుస్తున్నామన్నారు. 374వ సారి అన్నదానం నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం కాగజ్ నగర్ కు చెందిన వనమాల వేణుగోపాల్ - రేణుక కూతురు తపస్య పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టామన్నారు. యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేసినట్లు వివరించారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, చెందుపట్ల లింగమూర్తి, భారత్ రుషి, సమ్మన్న, కేశబోయిన రఘు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**అచ్చన్నపేట మార్చి 23 (జనంసాక్షి):** మండలంలోని కట్కూరు జంతీ నగర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోలామైల్ బస్ స్టాప్ ఎదురుగా ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించిడం జరిగింది. గ్రామ వాస్తవ్యుడు కానిస్టేబుల్ గాగిల్లాపురం కరుణాకర్ అన్న రెండు నెలల వరకు త్రాగునీరు పూర్తిగా ఉచితంగా ఇస్తానని ముందుకు వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు అని ఆటో యూనియన్ అధ్యక్షుడు గుడుగుల రాజు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కట్కూరు గ్రామ సర్పంచ్ బల్ల రవి. వి ఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్ హాజరై ప్రారంభించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం నిర్వహించిన ఆటో యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు చెప్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చెయ్యాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో నిడిగొండ శ్రీనివాస్, పుట్ట నర్సింహులు ఏదు కనకయ్య, గంజి గోపాల్, గొడుగు మల్లేశం , చింతల శ్రీనివాస్, గుడుగుల గణేష్, ముషిని మహేష్, గుడుగుల రాజు, గడ్డల భాను బొడ్డు రమేష్, టేకులపల్లి ప్రశాంత్, కళ్యాణం ధనుంజయ్, ఆలేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ నాయకులకు సన్మానం

**సారంగాపూర్, (జనంసాక్షి):** ఇటీవల టిపిసిసి ప్రకటించిన నిర్మల్ జిల్లా డిసిసి లో ప్రధానకార్యధర్శి గా ఎన్నికైన గాజుల రవికుమార్ , కోశాదికారిగా ఎన్నికై ధశరథ రాజేశ్వర్ ని , అధికార ప్రతినిధిగా ఎన్నికైన ముడుసు సత్యనారాయణ కి , ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన రాజ్ మహ్మద్ ని , సారంగాపూర్ మండల అంబేడ్కర్ సంఘం తరపున పుష్పగుచ్చాలు , శాలువాలతో సత్కరించడం జరిగింది . కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కొతం మురళీధర్ , అంబేడ్కర్ సంఘ మండల అధ్యక్షులు పిల్లి నాగయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ , సారంగాపూర్ సర్పంచ్ భూమన్న, మాజీ సర్పంచ్ లు దేవి శంకర్, నర్సారెడ్డి , నాయకులు మైలి రాజేశ్వర్ , ఈశ్వర్ , నిమ్మల రఘు , ముత్యం ,ధాసరి రమేష్ , సన్ని పాల్గొన్నారు .



## సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, మార్చి 22 (జనంసాక్షి):** సీఎంఆర్ఎఫ్ సాయం పేదలకు వరం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 44,పట్టణానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ. 20,20,500 లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. నిరుపేదల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా అందిస్తున్న సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేదల ఇబ్బందులు గుర్తించి సీఎంఆర్ఎఫ్ సాయం తక్షణ మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ప్రకటించారు. పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, నాయకులు పింగిలి ఉష,ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ముద్దం విక్రమ్ రెడ్డి,బసన బోయిన రాజేష్ యాదవ్,ముద్దం మహబూబ్ రెడ్డి, ప్రతి కంఠం దేవేందర్ రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఉరుసులో శాలివాహన చక్రవర్తి జయంతి



**వరంగల్ ఈస్ట్, (జనంసాక్షి):** శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా ఆదివారం ఉర్సు కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జయంతి జరపడం జరిగింది. ఈ సందర్భంగా శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఆకారపు రాజగోపాల్, ఉరుసు సంఘం గౌరవాధ్యక్షుడు ఆవునూరు బిక్షపతి, ఆవునూరి ఐలేశం, ప్రధాన కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, ఆవునూరి నాగరాజు, ఆవునూరి లింగమూర్తి, ఆవునూరి రామన్న, ఆవునూరు సంతోష్, చిలుకూరి బిక్షపతి, కందికొండ కుమార్ స్వామి, ఆవునూరి కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును సద్వినియోగం చేసుకోవాలి

### లింగాపురం గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** సిసి రోడ్డు పనులను సద్వినియోగం చేసుకోవాలని లింగాపురం గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబాబు అన్నారు. ఆదివారం మండలంలోని లింగాపురం గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడానికి సిసి రోడ్డు పనులను చేపడుతున్నట్లు తెలిపారు. సీసీ రోడ్డును గ్రామస్తులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, గ్రామ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, మాజీ సర్పంచ్ మాందాటి కుమారస్వామి, ఉప సర్పంచ్ గోపతి అవంతి, వార్డు సభ్యులు తాళ్లపెల్లి రేణుక స్వామి, గుగులోతు భద్రు, ఇందూరి రాజు, గొట్టె శివ కుమార్, చెలగోల దూడేలు, బంక వెంకటేశం, చెలగోల రాజు, ఓరుగంటి రాజు, నమిండ్ల రాజు, మైదం నర్సింగం, నమిండ్ల బాబు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**కుమార్తెల భవిష్యత్తు కోసం రూ. 20 వేలను అందించిన 'గోగుల'**



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన చెట్టబోయిన విజేందర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. ఆదివారం నర్సంపేట జనతా ట్రస్ట్ చైర్మన్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తండ్రి మృతితో పెద్దదిక్కును కోల్పోయిన అతని ఇద్దరు కుమార్తెల భవిష్యత్ కోసం 20 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జనతా ట్రస్ట్ సభ్యులు గండు నవీన్, శీలం భానుప్రసాద్, పెంతల శ్రీకాంత్, మిత్రులు దామరుప్పుల శేఖర్, వనపర్తి మల్లయ్య, కీసరి సాంబరాజు, తడుక వినయ్, పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ గోడ పత్రికల ఆవిష్కరణ

- ఈనెల 30న,చలో హైదరాబాద్ కార్యక్రమానికి మాదిగలంతా తరలిరావాలి
- ఈనెల 30న,హలో మాదిగ - చలో హైదరాబాద్
- ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాదిగ



**గూడూరు, (జనంసాక్షి):** ఈనెల 30న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద సమస్యల సాధనకై జరిగే మాదిగల నిరాహార దిక్షకు మానుకోట జిల్లా నుండి అధిక సంఖ్యలో మాదిగ లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఎంఆర్పీఎస్ మానుకోట జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాదిగ పిలుపుని చ్చారు.ఆదివారం గూడూరు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు బోడ ఎల్లయ్య మాదిగ హాజరైనారు. అనంతరం స్థానిక మండల నాయకులతో కలసి అయన గోడ పత్రికలను ఆవిష్కరించినారు. ఈసందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న కేదాసి మోహన్ ఆదేశాల మేరకు ఎస్సి సంక్షేమ పథకాల సాధనకై మాదిగ దండోరా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరాహార దిక్షకు మాదిగలు తరలిరావాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్పుడు మేనిపేస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను నెరవేర్చా లని అన్నారు. అభయ హస్తం 12లక్షల ఆర్థికసా యం తక్షణమే అందించాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి కేటాయిం చాలని, జీవో నెంబర్ 58,59 ప్రకారం పట్టాలు ఇచ్చి అమ్ముకునే హక్కు కల్పించాలని కార్పొరేట్ విద్య సంస్థలో 25శాతం ఉచిత విద్యను అమలు చేయాలని, ఎస్సి కార్పొరేషన్ నిధులు 15 వేల కోట్ల రూపాయలు కార్పొరేషన్ శాఖకు కేటాయించి ,సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. 4వ,తరగతి ఉద్యోగులను గుర్తించి వారికీ కనీస వేతనం 20వేలు ఇవ్వాలని,లీడ్ క్యాప్ పునరు ద్ధారన, తోలు పరిశ్రమ కు 10.000 కోట్ల రూపా యలు కేటాయించి,చైర్మన్ ని నియమించి,తోలు పరిశ్రమ కు ఏర్పాటు చేసి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు,ఆర్థిక సాయం 5 లక్షలుతో పాటు ఎస్సీలను గుర్తించి వారికీ ఇసుక,స్టీల్,సిమెంట్ ఫ్రీగా ఇవ్వాలని ప్రభుత్వన్ని కోరారు.ఈకార్యక్రమంలో పోలేపాక యాకయ్య, జేరుపోతుల సాంబయ్య, హెచ్ శ్రీనివాస్,జన్ను నర్సయ్య,బోడ సూరయ్య, నమిలి సాంబయ్య,చప్పట్ల రామ్,బోడ రవి వర్మ,ఎల్లంకి వెంకన్న,ఎల్లంకి మల్లయ్య, బోడ సాయిరాం, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి -పేదలకు పెన్నిధి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, మర్చి 22 (జనంసాక్షి):** నిరుపేదలకు సీఎం సహాయనిధి కొండంత అండ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం,మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మండలంలోని పలు గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు రూ 18 లక్షల ఇరవై రెండు వేల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో , ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సమయంలో హాస్పటల్లో ఖర్చు కోసం సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రమాదాల బారిన, అత్యవసర వైద్య చికిత్సల కోసం నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలు ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల బ్రహోత్సవాలను

### విజయవంతం చేయాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**పాలకుర్తి, (జనంసాక్షి):** మండలంలోని వల్మిడి శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 27న జరిగే బ్రహ్మోత్సవాలను అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో వల్మిడి దేవస్థానంలో జరిగే బ్రహోత్సవాల సందర్భంగా అధికారులతో సమావేశం నిర్వహించగా, ముఖ్యఅతిదిగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై మాట్లాడారు. ఈనెల 27న జరిగే సీతా రాములు కళ్యాణ మహోత్సవానికి మండలం నుంచే కాకుండా ఇతర మండలాల నుంచి భక్తులు అత్యదిక సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అదే విదంగా కళ్యాణం మహోత్సవం సందర్భంగా క్యూలైన్ ఏర్పాటు పగడ్బందీగా ఉండాలని సూచించారు. భక్తులకు అసౌకర్యాలకు గురికాకుండా ఉండేలా పోలీస్ భద్రతను కట్టుదిట్టం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగాణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయం ప్రాంగణం అంతా అధ్యాత్మిక వాతావరణంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం బ్రహ్మోత్సవాల వాల్పోస్టర్ ను ఆవిష్కరిం చారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో మోహన్ బాబు. మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల, భాస్కర్, బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రూరు మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుడిని దర్శించుకున్న టిపిసిసి పరిశీలకులు



**మంగపేట (జనంసాక్షి):** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూ రు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ టిపి సిసి పరిశీలకులు కొప్పుల ప్రవీణ్ కుమార్, ప్రసన్నకుమార్ శర్మ, గంపా వేణుగోపాల్లు దర్శించుకున్నారు. ముందుగా వారు చింతామణి జలపా తాలతో స్నానాలు ఆచరించి అనంతరం స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు పేరు మీద స్వామివారి గర్భాలయంలో గోత్రనామాలతో పూజలు నిర్వ హించి స్వామివారి ఆవిర్భావం, ఆలయ విశిష్టతను వివరించి ఆశీర్వ చనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, హేమాచల క్షేత్రం ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ యర్రంగారి సురేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండలశాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, పూజారి సమ్మయ్య, గడ్డం చిరంజీవి, బసారికాని హరికృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల విరాళం



**అచ్చున్నపేట (జనంసాక్షి):** మండలంలోని మన్నాన్పల్లి గ్రామానికి చెందిన అన్నెబోయన చంద్రమౌళి ఆరోగ్య కారణాల వల్ల మరణించడం జరిగింది. పడమటి కేశ్వపూర్ హై స్కూల్ కి చెందిన పూర్వ విద్యార్థులు 24500 రూపాయలు 50 కిలోల బియ్యన్ని కొన్నే బాలనర్సు విరాళం గా ఇవ్వడం జరిగింది. గ్రామ సర్పంచ్ సందీప్.ఉప సర్పంచ్ శ్రీకాంత్, చొక్కం యాదగిరి చొక్కం శ్రీశైలం, శ్రవణ్ కుమార్, ప్రసాద్, రాజు, బాలనర్సు,రామ్ నర్సు పాలొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం

### అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్, బీసీ సంఘం జిల్లా నాయకులు మురహరి రవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ విషయంలో బీసీలను వెన్నుపోటు పొడిచిందన్నారు. గత బడ్జెట్ లో బీసీలకు కేటాయించిన నిధులను సగం కూడా ఖర్చు చేయలేదన్నారు. బీసీలలో ఏ ఒక్క కులానికి కూడా వ్యక్తిగత రుణాలు ఇవ్వకుండా దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు అన్యాయం జరిగిందని రానున్న రోజుల్లో బీసీలంతా కలిసి తగిన గుణపాఠం చెప్పక తప్పదని అయన హెచ్చరించారు.

## శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారం

### కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం



**చిట్యాల, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని చిట్యాల ,రామ్ నగర్, ప్రజలకు శాశ్వత మంచి నీటి సమస్య పరిష్కారం కోసం, స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి ఆదేశాల మేరకు నాలుగో వార్డ్ మెంబర్ తౌటం నవీన్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి, ఆదివారం మండల కేంద్రంలోని తౌటం నవీన్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం, మామిడికుంట చెరువు నుండి పోలీస్ స్టేషన్ పరిధిలోని వాటర్ ట్యాంక్ కి నీటి సరఫరా చేయడం వల్ల గ్రామపంచాయతీ పరిధిలోని చిట్యాల , రామ్ నగర్ కాలనీ వాసులకు శాశ్వతంగా నీటి సమస్యను తీర్చడం జరుగుతుందని, ఎమ్మెల్యేకు వివరించారు. నిధులు మంజూరు చేయించి, సమస్యను పరిష్కరిం చాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం



**నడికూడ, మార్చి 22 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నేడు సోమవారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పీహెచ్సీలో వరంగల్ లోని కేఎంసి, ఎంజీఎం సీనియర్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరకాల శాసనసభ్యులు రేవూరీ ప్రకాష్ రెడ్డి, రాయపర్తి గ్రామ సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్ లచే ప్రారంభించబడే వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు, ఆర్థోపెడిక్, చిన్నపిల్లల వైద్యులు, నేత్ర, దంత, జనరల్ మెడిసిన్ వైద్యులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, చికిత్స అందించబ డతాయని అన్నారు. అవసరమైన వారికి ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసి తదుపరి చికిత్స అందించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పి హెచ్ సీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ స్వాతి కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

**మండల అధ్యక్షులు బడితల రాజయ్య**



**మల్హర్, (జనంసాక్షి):** మండలం లోని రైతులకు సోమవారం రోజున వారి బ్యాంకు ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ అవుతాయి అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ ఎంపిపి మాలహల్ రావు, మాజీ పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య సంయుక్తంగా ఒక ప్రకటన లో తెలిపారు. యాసంగి రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ కానుంది. రైతులకు ఎన్ని ఎకరాలు ఉన్నప్పటికీ తొలి విడతలో రైతులందరికీ ఎకరానికి రూ.6 వేలు చొప్పున రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ కానుంది. తిరిగి 20 రోజుల తర్వాత రెండో విడతలో రెండు ఎకరాల్లోపు వరకు రైతులందరికీ రైతు భరోసా నిధులు జమ కానున్నాయి. అనంతరం 3వ విడతలో ఏప్రిల్ చివరి నాటికి రైతులకు ఎన్ని ఎకరాలున్నా అంత వరకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేయనుంది.వారు మాట్లాడు చూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు.

## ఆలయానికి విరాళం అందించిన సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్

**బచ్చన్నపేట మార్చి 23 (జనంసాక్షి):** మండలం కొన్నే గ్రామంలో గత 15 సంవత్సరాలుగా గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి రంగులు లేక వెలవెలబోతుండడం చూసి మనసు చెల్లించిన గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ కమిటీతో మాట్లాడి 70 వేల రూపాయలు ఇప్పించి గ్రామ సర్పంచిగా తనవంతుగా ఇరవై వేల రూపాయలు ఇచ్చి దేవాల యాలపై వారికి ఉన్న తన ఉదార స్వభావాన్ని చాటుకున్నాడు. పురోహితులు మినలాపురం హనుమంతరావు కూడా తన వంతుగా 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఉప సర్పంచ్ చల్ల కమలాకర్ 10 వేల రూపాయలు తనవంతుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాటికొండ రామాంజనేయులు. మాజీ ఎంపిటిసి మల్లసిద్ధి రాములు. వేముల లక్ష్మణ్ గౌడ్ , కలకుంట్ల స్వామి. వేముల సంపత్. పాతకోటి సత్తయ్య. కూచన బాలకృష్ణ. ఆలయ పూజారి సిద్ధార్థ శర్మ పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్‌ను రాజకీయం చేస్తుండ్లు

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**మల్హర్, (జనంసాక్షి):** ప్రజా ప్రభుత్వమంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పార్టీ కార్యకర్తల కోసమే నడుస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అసహనం వ్యక్తం చేశారు. మల్హర్ మండలం కొయ్యూరులో స్వర్గీయ పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ -1 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు గండ్ర వెంకటరమణ రెడ్డి, పుట్ట మధూకర్, మాజీ జెడ్పీ ఛైర్మన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, భీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి లతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా క్రీడాభిమానుల కోసం నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్‌ను రాజకీయం చేయడం సరైంది కాదన్నారు. రాజకీయాలు మా ట్లాడే వేదిక కాకపోయినా పరిస్థితులు మాట్లాడేలా చేస్తున్నాయన్నారు. ప్రజలు ఎన్నుకోబడని ప్రభు త్వం ప్రజల కోసం పనిచేయాలే కానీ పార్టీ కార్యకర్తలు, నాయకుల కోసం పనిచేయడం ఏంటని ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీకైనా నాయకులు, కార్యకర్తలు, అభిమానలు ఉండటం సహజమని, అయితే ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి అనుకూలంగా ఉన్నవారిని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఒక్క మంథనిలోనే కాదు యావత్తు తెలంగాణ రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉందన్నారు. ఏనాడు లేని విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు రాజకీయాల్లో పెడదోరణి కన్పిస్తోందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో మహేష్‌రెడ్డి నిర్వహిస్తున్న టోర్నమెంట్‌కు వివక్ష చూపుతున్నారని, మహేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని నమ్మి గొప్పగా పని చేశారని, ఆయన అనుకున్న విధానాలు ప్రభుత్వ పాలనతో కనబడకపో వడంతోనే బయటకు వచ్చాడని, అలాంటి ధైర్యం, తెగింపు ఉన్న నాయకుడి స్ఫూర్తి గొప్పదన్నారు. నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడు అండగా ఉంటారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆయన కు భరోసా ఇచ్చారు.

## పట్టణ పెరిక సంఘం అధ్యక్షుడిగా భారత శ్రీనివాస్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణ పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షుడిగా భారత శ్రీనివాస్ ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్ తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో టౌన్ పురగిరి క్షత్రియ పెరిక సంఘం కమిటీ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలను నిర్వహించగా, కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో పట్టణ కమిటీ అధ్యక్షుడిగా భారత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాదం శ్రీధర్, కోశాధికారిగా గడిగొప్పుల భాస్కర్, ఉపాధ్యక్షులుగా రెడ్డి శ్రీనివాస్, ముద్దసాని కిరణ్ ఎన్నికయ్యారు. నూత నంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘ పెద్దలు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన భారత శ్రీనివాస్ మాట్లాడుతూ భూపాలపల్లి ప్రాంతంలోని పెరిక కులస్తుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. సంఘ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతా మని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం చంద్రయ్య, గోవిందుల శ్యామ్, కారుకూరి గౌరయ్య, కానిగంటి, కొమురయ్య, బరపటి రాలింగు పాల్గొన్నారు.

# ఏడు లారీలలోని డిజిల్ చోరీ

### 350 లీటర్ల డీజిల్ చోరీ



**చిట్యాల, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పాత మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న లారీ అసోసియేషన్ వద్ద భారీ డీజిల్ చోరీ ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు ఏడు లారీల డీజిల్ ట్యాంకులను పగులగొట్టి సుమారు 350 లీటర్ల డీజిల్ దొంగిలించినట్లు లారీ అసోసియేషన్ అధ్యక్షుడు దానవేణ రమేష్ తెలిపారు.మండల కేంద్రంలో లారీ అసోసియేషన్ ఏర్పాటు చేసి పాత మార్కెట్ సమీపంలో లారీలను నిలిపి వివిధ అవసరాల కోసం వినియోగిస్తుంటారని చెప్పారు. అయితే శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ నిలిపి ఉంచిన లారీల్లోని డీజిల్‌ను చోరీ చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనతో లారీ ఓనర్లు, డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## పేదల భూమి హక్కుల కోసం 24న హైదరాబాదలో సిపిఐ భారీ ధర్నా

- భూమిలేని పేదలకు పట్టాలు ఇళ్లు కల్పించాలి
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్



**భీమదేవరపల్లి (జనంసాక్షి):** భూమిలేని పేదలకు భూముల పట్టాలు ఇళ్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో భారీ ధర్నా,అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండలంలోని ముల్కనూర్‌లో ఆయన మాట్లాడుతూ, ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలు,ప్రజలకు పిలుపునిచ్చారు. హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, రంగారెడ్డి జిల్లాల్లో భూమిలేని పేదలు నివసిస్తున్న గుడిసెలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ఈ కార్యక్రమం ప్రధాన డిమాండ్‌గా పేర్కొన్నారు. అలాగే భూమిలేని పేదల కు భూములు పంచి గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి స్థిర నివాసం కల్పించాలని సిపిఐ కోరుతోంది. పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారం ప్రజా ఉద్యమాల ద్వారానే సాధ్యమవు తుం దని ఆదరి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుండి కార్యకర్తలు, బాధితులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గేట్ ఫలితాల్లో మెరిసిన సంజయ్‌కు ఘన సన్మానం



**నిర్మల్ బ్యూరో ,(జనంసాక్షి)** నిర్మల్ మండలంలోని కొత్త పోచంపాడ్ గ్రామానికి చెందిన (శ్రీనగర్) చింతల సంగీత--రవీందర్ దంపతుల కుమారుడు చింతల సంజయ్ ఇటీవల వెల్లడైన ఆల్ ఇండియా గేట్ సివిల్ ఇంజనీరింగ్ ఫలితాల్లో 432 స్కోర్ సాధించి ప్రతిభ కనబరిచాడు. ఈ విజయంతో కుటుంబ సభ్యులు, బంధువులు, కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం శ్రీనగర్‌లోని ఆయన నివా సంలో రవీందర్ మిత్రులు సంజయ్‌ను శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్ కృషి, పట్టుదల, నియమం విజయానికి కారణమని పలువురు అభినందిం చారు. గ్రామ యువతకు ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సంజయ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకతతోనే ఈ ఫలితం సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు అభ్యసించి దేశానికి ఉపయోగపడే ఇంజనీర్‌గా ఎదగాలని తన లక్ష్యమని చెప్పారు.ఈకార్యక్రమంలో గుమ్ముల అశోక్, మిత్రులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# సిద్ధిపేట రైతు ఉత్సవాలకు తరలిన వర్ధన్నపేట రైతులు

- ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి భారీగా తరలింపు
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు బస్సుల ఏర్పాటు



**వర్ధన్నపేట, మార్చి 22 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో జరుగుతున్న రైతు ఉత్సవాలకు వర్ధన్నపేట నియోజకవర్గ రైతులు భారీగా తరలివెళ్లారు. ఆదివారం వర్ధన్నపేట ఏఈఓ రాజేందర్ గారి పర్యవేక్షణలో, స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు ఇల్లంద, కట్రియాల, రామోజీ కుమ్మరి గూడెం తండా గ్రామాలకు చెందిన రైతులు, కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక బస్సులో బయలు దేరారు. నాయకులు ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వారు తెలిపిన ముఖ్య సంప్రదాయ పంటల కంటే ఆయిల్ ఫామ్ తోటల ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. గత రెండు రోజులుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, విశ్లేషకులు రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. రైతు ఉత్సవాల ముగింపు కావడంతో పాటు, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫామ్ రిఫైనరీ ఫ్యాక్టరీని ప్రారంభించనున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనేందుకు రైతులు ఉత్సాహంగా తరలివెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా నాయకుడు మరుపట్ల సాయికుమార్, మైదము బుచ్చిమల్లు, మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్, ఇల్లంద గ్రామ శాఖ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, గుంటీ కుమారస్వామి, రాజామల్లా రెడ్డి, వెంకటరమణ రెడ్డి, పసునూరి జగన్, మంద భాస్కర్, జోగుల పరిశారములు, దుప్పెల్లి ఏలీయా, పెంచాల హేమలత, అబర్ల నిర్మల, పాల్గొన్నారు.

## నెన్నెల, ఆశ్రమ పాఠశాల ఎదుట విద్యార్థుల నిరసన



**నెన్నెల, మార్చి 22 (జనంసాక్షి):** నెన్నెల మండలంలోని గిరిజన బాలల ఆశ్రమ పాఠశాలలో ఆదివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హాస్టల్‌లోని సమస్యలపై విద్యార్థులు పాఠశాల ఎదుట నిరసనకు దిగారు.విద్యార్థులు తమ సమస్యలను విద్యార్థి సంఘ నాయకులకు తెలియజేసినందుకు అధికారులు, హాస్టల్ వార్డెన్ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. హాస్టల్‌లో సరైన భోజనం అందించడం లేదని, సిబ్బంది మాత్రం ప్రత్యేకంగా వండుకుని తింటున్నారని వాపోయారు. అలాగే అనారోగ్య సమస్యలు వచ్చినా పట్టించుకోవడం లేదని విద్యార్థులు తెలిపారు. హాస్టల్ నిర్వహణలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కానుసాతీ మాత మందిర నిర్మాణానికి తన వంతు సాయం



**నిర్మల్ రూరల్, మార్చ్ 22 (జనంసాక్షి):** కానుసాతి మాత మందిర నిర్మాణం కోసం ఓడ్ కులస్తులు విరాళాలు సేకరిస్తున్నారు. గుడి హత్నూర్ మండలం లింగాపూర్ గ్రామా సర్పంచ్ హబీబ్ ఖాన్ 200 సిమెంట్ బస్తాలను విరాళంగా అందజేశారు. వారికి ఓడి కుల సంఘం తరపున పవర్ కైలాష్,కిషన్ మహరాజ్, గణేష్ ,ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## కెనరా బ్యాంక్‌లో ఉద్యోగం సాధించిన నిహాల్‌కు ఘన సన్మానం



**ముధోల్, (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని వాటోలి గ్రామానికి చెందిన పాపనోళ్ల నిహాల్ గా/శీ నాగభూషణ్ కెనరా బ్యాంక్‌లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్‌గా నియామకం పొందడం గ్రామ చరిత్రలో ఒక గర్వకారణ ఘట్టంగా నిలిచింది. సాధారణ కుటుంబంలో జన్మించి, కష్టపడుతూ ఈ స్థాయికి చేరుకున్న నిహాల్ విజయం గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలుస్తోంది. ఈ విజయాన్ని పురస్కరించుకొని, వాటోలి ఎంప్లాయ్ గ్రూప్ ఆధ్వర్యంలో నిహాల్ ని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నిహాల్ ని అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిహెచ్ సాయినాథ్, ఉప సర్పంచ్ జంగం ఓం ప్రకాష్, అడ్వకేట్ గంగాధర్, సచిన్, ఉద్యోగులు నారాయణ్, దిలీప్, మల్లికార్జున్, డా. ఓం ప్రకాష్, సుభాష్ తదితరులు పాల్గొని నిహాల్ కి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ, నిహాల్ విజయంతో గ్రామ యువతలో కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిహాల్ తల్లిదండ్రులు పాపనోళ్ల నాగభూషణ్ మరియు గోదావరి తమ కుమారుడి విజయంపై ఆనందంతో పాటు గర్వాన్ని వ్యక్తం చేశారు. "కష్టపడితే సాధ్యం కానిది లేదు – నిహాల్ విజయం అందుకు నిదర్శనం అని తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**హనుమకొండ ప్రతినిధి (జనంసాక్షి) :** దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన చెలిక దామోదర్ తండ్రి రాజమౌళి, వయస్సు: 47 సం"లు, కులం: ఆరే, వృత్తి: వ్యవసాయం ఆదివారం ఊరుగోండ గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి పొలానికి నీళ్లు పారిస్తుండగా కరెంట్ పోవడంతో సమీపంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్దకు పోయి చూస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టగా చుట్టుప్రక్కల వారు గమనించి వెంటనే 108 లో ఎంజీఎం హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతిచెందినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు. మృతుని భార్య చెలిక లలిత ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అవసరం



**నెరడిగొండ (జనంసాక్షి) :** మండలంలోని వడూర్ గ్రామంలో ఆదివారం ఆడే సకారాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆడే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ హాస్పిటల్ సౌజన్యంతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరన్ని బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పేద ప్రజలు ఖరీదైన వైద్య సేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగాని ర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ మెగా వైద్య శిబిరంలో వైద్యులు క్రాంతి కుమార్ (జనరల్ మెడిసిన్) రంజిత క్రాంతి (గైనకాలజిస్ట్) విజయ్ మోహన్ రాజ్ (న్యూరో సర్జన్)రాజేందర్ రూపావత్ (జనరల్ సర్జన్) కృష్ణ ప్రసాద్ చౌహన్,(అప్తమాలాజిస్ట్ )దివ్య జ్యోతి చౌహన్ (పిల్లల వైద్యులు) వివిధ రకాల పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడేపు శ్రీకాంత్ బొందిడి సర్పంచ్ రాథోడ్ సునీత మధుకర్ దర్బతండ సర్పంచ్ ఆడే సీతారాం నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి నాయకులు బుక రాములు పాల శంకర్,ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్ యండి సద్దాం పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ మేరకు సర్పంచ్ కానుక



**సంగెం , (జనంసాక్షి):** సంగెం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో.. గత సర్పం చ్ ఎలక్షన్లలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే వారికి 2వేల16 రూపాయలు సర్పంచ్ ఇస్తానని హామీ మేరకు సర్పంచ్ కానుకను అందజేశారు.
ఆదివారం గొల్లపల్లి గ్రామంలో హామీ మేరకు చెవ్వ అక్షర -ప్రశాంత్ దంపతుల పుత్రిక కు.. 2 వేల 16 రూపాయలు గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కన్నెబోయిన సంధ్య- స్వామి (దేవుడు) అందజేశారు. కానుకగా అందజేసిన రూపాయలను సుకన్య సమృద్ధి యోజన.. పథకంలో సభ్యురాలుగా చేసి సంతోషంగా ఉండాలని గ్రామంలో తొలి కానుక అందజేసిన గ్రామ సర్పంచ్ తెలిపారు. ఇక ముందు కూడా మన గ్రామంలో అందరికీ ఇదేవిధంగా అందజేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## రైతు మహోత్సవానికి తరలిన రైతులు



**పరకాల, మార్చి 22 (జనంసాక్షి):** పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజీ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట లో రైతు మహోత్సవ కార్యక్రమానికి రైతులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విచ్చేస్తున్న రైతు మహోత్సవ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా జరిగే కార్యక్రమంలో పాల్గొనడానికి రైతులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఏంఏఓ శ్రీనివాస్, ఎఇఒ రాజా, ఏంఇఒ మరిపెల్లీ శైలజ,ఎంఏసీ డైరెక్టర్స్ పెండ్యాల కుమారస్వామి, బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, వెల్లంపల్లి మాజీ సర్పంచ్ నలుబోలు కిష్టయ్య పరకాల పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ గుడెల్లీ సదన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, కాంగ్రెస్ నాయకులు, పబ్బ శ్రీనివాస్ , బొచ్చు అనంతరావు,మంద వెంకటేష్,సుదమల్ల కిషోర్,కొక్కిరాల తిరుపతిరావు, వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు వెళ్లారు.

# ఉరుసుకు వెళ్లే రోడ్డు బంద్



- రోడ్డుకు అడ్డంగా కందకం తీసిన దుండగులు
- 20 రోజులైనా పట్టించుకోని మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు, బాటసారులు
- నేడు స్థానిక ప్రజల ఆధ్వర్యంలో ధర్నా

**వరంగల్ ఈస్ట్, మార్చి 22 (జనంసాక్షి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఉరుసు బైపాస్ నుండి ఉరుసు కు వెళ్లే దారి కి అడ్డంగా కందకం తీసి దారులేకుండా కొందరు దుండగులు తమ స్వార్థం కోసం చేసిన పరిస్థితి నెలకొంది. దీంతో ఉరుసుకు వెళ్లే ప్రయాణికులు పాఠశాలల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే వరంగల్ ఉరుసు బైపాస్ నుండి ఉరుసు గ్రామానికి వెళ్లే ప్రధానమైనటువంటి రహదారి పై సుమారు 20 రోజుల క్రితం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి పూట రోడ్డు కింది నుంచి ఉన్న పైపులైన్లను తొలగించి రోడ్డును తవ్వి కందకంలా చేసి దారి లేకుండా చేసిన దుస్థితి ఉంది. నిత్యం వందలాది మంది రైతులు ప్రయాణికులు బాటసారిలు ఈ దారి గుండా ఉరుసు బైపాస్ రోడ్డుకు వెళ్లి అక్కడి నుంచి ఆయా పంట పొలాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు అనవుగా ఉన్న ఈ రోడ్డును అక్రమంగా అన్యాయంగా తవ్వి గుంతలు చేయడమే కాకుండా ప్రయాణికులకు అసౌకర్యంగా చేసినటువంటి వ్యక్తుల పట్ల ప్రభుత్వం సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం స్పష్టంగా కనిపిస్తుంది. ఎవరైతే రోడ్డుకు అడ్డంగా తవ్వి కందకం తీసిన వ్యక్తులపై కొందరు మున్సిపల్ అధికారులు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ విషయంలో అటు పోలీసులు కానీ ఇటు మునిసిపల్ అధికారులు గానీ, స్థానిక ప్రజా ప్రతినిధులు గాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కనిపిస్తుంది. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామంటూ నిరంతరం చెప్పే నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సమస్యను సృష్టించిన వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. నడిరోడ్డుపై కందకం తీయడం వల్ల రాత్రిపూట వచ్చే ప్రయాణికులు గుంతలో పడి ప్రమాదాలకు గురి అవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యపై ఉరుసు ప్రాంతానికి చెందిన కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు ఆవునూరి రామ్మూర్తి ఆధ్వర్యంలో సోమవారం కందకం తీసి ఇబ్బందికరంగా ఉన్నటువంటి ఉరుసు రోడ్డుపై ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

## కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ఆత్మకూరు, (జనంసాక్షి):** ఆత్మకూరు మండలం తిరుమలగిరిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం( కేజీబీవీ)ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పది, ఎనిమిదో తరగతి విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినులతో పరీక్షలు ఎలా రాస్తున్నారని, ఏ విధంగా సన్నద్ధమవుతున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంద ఫలితాలు సాధించాలని సూచించారు. స్టోర్ రూమ్ ను సందర్శించి బియ్యం, ఇతర నిత్యావసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినుల కోసం వండుతున్న భోజనంను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలను గురించి ప్రత్యేక అధికారి వాసవి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ చైర్మన్ వినయ్



**స్టేషన్ ఘనపూర్, (జనంసాక్షి) :** ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నాయకత్వంలో స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిది ద్దడమే లక్ష్యం అని మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,వైస్ చైర్మన్ నీల రాజమ్మ- నీల గట్టయ్య అన్నారు. ఆదివారం రోజున మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,వైస్ చైర్మన్ నీల రాజమ్మ- నీల గట్టయ్య ఆధ్వర్యంలో 11వ వార్డ్ హనుమాన్ టెంపుల్ దగ్గర మురికి కాలువల నీరు మంచినీటిలో కలవకుండా తూము కాలువ దగ్గరి నుండి పోచమ్మ దేవాలయం వరకు శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టే ఘనపూర్ మున్సిపల్, పరిధిలో ని శివునిపల్లి, స్టేషన్ ఘన్పూర్,చాగల్లు ను ఎమ్మె ల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆధ్వర్యంలో అన్నివిధాల అభివృద్ధి చేస్తాన ని మున్సిపాలిటీ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ (సన్నీ), అన్నారు. ఈ కార్యక్రమంలో దేవ స్థాన చైర్మన్ నీల నరసింహులు, అంబటి కిషన్ రాజ, మునిగల సంపత్,నీల రాజు(పెద్ద), ముదిరాజ్ సర్పంచ్ నీల సోమన్న, నీల రాజు, గోనెల రాజ కుమార్, నక్క పాపయ్య,పొన్నం వెంకటేశ్వర్లు, ఏదునూరి సతీష్, నీరటి దామోదర్, నీల పరశు రాములు, అఫ్సర్,ఇల్లెందుల నవీన్ పాల్గొన్నారు.

## సీసీ రహదారుల నిర్మాణ పనుల్లో పంచాయతీ కార్మికులు



**కాసిపేట (జనంసాక్షి):** పంచాయతీ పనులు చేయాల్సిన కార్మికులతో ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులకు వాడుకుంటున్నారు. సొంత పనులకు కార్మికులతో పనులు చేయించుకోవడంపై విమర్శలు వస్తున్నాయి. కాసిపేట మండలంలోని పెద్దనపల్లి పంచాయతీ పరిధిలోని నూతనంగా సీ సీ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నారు. గుత్తేదారు కింద చేపట్టే ఈ నిర్మాణ పనులకు పంచాయతీ కార్మికులతో పనులు చేయించడం పై ప్రజాప్రతినిధులపై విమర్శలు వెల్లువెత్తాయి. సొంత పనులకు సైతం పంచాయతీ ట్రాక్టర్ వినియోగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటిపై అధికారులు విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

### రైతు శ్రేయస్సే ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ముధోల్, (జనంసాక్షి)** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని రైతుల శనగ కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం భైంసా మార్కెట్ యార్డు, కుబీర్ మార్కెట్ యార్డు, తానూర్ గోదాం మరియు ముధోల్ (విట్టోలి) గోదాంలో మార్క్ఫెడ్, నాఫెడ్ అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. శనగ పండించిన రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అమ్మకాలు చేయకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్దతు ధర (ఎంఎస్పి) కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం శనగకు క్వింటాలుకు రూ. 5875 మద్దతు ధర ఉన్నదని, పంటలో తేమ 14 శాతానికి మించ కూడదని ఆయన స్పష్టం చేశారు. అలాగే త్వరలోనే మక్కా, జొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం కోసం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ఆ కేంద్రాలు కూడా ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ,నాయకులు, పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### సర్పంచ్ పారిజాతం సురేష్



**పెద్దవంగర (జనంసాక్షి):** ప్రజలకు అందుబాటులో ఉంటానని స్థానిక సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్,అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఐదో వార్డులో గత కొంతకాలంగా తాగునీటి సమస్య ను వెంటనే స్థానిక సర్పంచ్ స్పందించి కొత్త మోటారును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాల తీర్చడమే తమ మొదటి ప్రాధాన్యతని, తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనపురం వినోద్,వల్లపు కుమార్, ముద్దసాని రవి, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు సరికాదు : లక్ష్మణ్ రావు

### ఆదివాసి ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే సహించేది లేదు



**మంగపేట మార్చి 22 (జనంసాక్షి):** ఆదివాసి హక్కుల కొరకు పోరాడుతున్న తుడుందెబ్బ ఉద్యమ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు అని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు నల్లెబోయిన లక్ష్మణ్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండలంలోని మామిడిగూడెం (మల్లూరు) గ్రామంలో పత్రిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణాల భాగంగా డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ , సహచర రాష్ట్ర కమిటీ నాయకులు జాతీయ ఉపాధ్యక్షులు పొడెం బాబు లు వెళుతున్న క్రమంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివాసి హక్కుల కొరకు పోరాడుతున్న ఉద్యమ నాయకులను ఇలా అక్రమంగా అరెస్టు చేసి లంబాడి వర్గానికి సహకరించడం సరికాదని వారన్నారు. అరెస్టు చేసిన ఉద్యమ నాయకులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండలశాఖ అధ్యక్షుడు పూనేం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి కోరం మొగిలి, ఈసాల భాగ్యరాజు, నారాయణ పాల్గొన్నారు.

## రైతు మహోత్సవానికి తరలిన రైతులు



**నడికూడ (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రైతు మహోత్సవానికి మండల పరిధిలో నాలుగు ప్రత్యేక బస్సుల ద్వారా సుమారు 200 మంది రైతులు తరలి వెళ్లినట్లు మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ తెలిపారు. రైతులకు నూతన సాంకేతికత, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన తో పాటుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించడానికి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామానికి తరలి వెళ్ళినట్టు తెలిపారు. మండలంలోని నడికూడ, రాయపర్తి, కంఠాత్మకూర్ రైతు వేదికల లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని రైతులు వీక్షించారని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన రైతు మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వ్యవసాయ శాఖ తరపున రైతులకు జై సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరం

**బాసర, మార్చ్ 23 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని కౌట గ్రామంలో ఆదివారం స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన ఉచిత వైద్య శిబిరం ఘనంగా ముగిసిందనీ ఆర్గనైజర్ డాక్టర్ సంతోష్ తెలిపారు. అంతకు ముందు నిజాంబాద్ పట్టణ ప్రముఖ మనోరమ ప్రైవేటు ఆసుపత్రి సిబ్బందితోపాటు ప్రముఖ వైద్యులు ఐదు గ్రామాల ప్రజలకు కావలసిన వైద్యంతో పాటు ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ డిఎస్పి మనోహర్ రావు మాట్లాడుతూ వైద్యవృత్తి పరంగా వైద్యులు అంటే సమాజసేవలో దేవునితో సమానం అని కొనియాడుతూ మారుమూల ప్రాంతమైన ఓ వాహనం రావాలంటే ఇక్కడ సరైన రోడ్డు వ్యవస్థ లేకపోవడంతో ఇప్పటికే ఈ పల్లె వాసులు ఎంతో అవస్థలు పడుతున్న నేపథ్యంలో మీ యొక్క సిబ్బందితోపాటు ఉచిత అంబులెన్స్ తో పాటు ఐదు గ్రామాలకు చెందిన వారిని ప్రత్యేక వాహనాల్లో తీసుకువచ్చి శిబిరం వద్ద రక్త ,బీపీ, షుగర్ తో పాటు ప్రత్యేక స్కానింగ్ చేసి వైద్యుల సలహాలతో మనోరమ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరు నెలలపాటు ఉచిత ఓపి లేకుండా కార్డులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆసుపత్రి యజమాని చంద్రశేఖర రావు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమాదేవి, వైద్య నిపుణురాలు డాక్టర్ పట్టా నరసింహ, నరాల శాస్త్ర నిపుణులు




డాక్టర్ హరిబాబు, మెప్రాలజీ డాక్టర్ శ్రీకాంత్, గుండె వైద్యులు డాక్టర్ సుదర్శన్ రెడ్డి, నరాల వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, కిడ్నీ వైద్యుడు ఆదిత్య కన్నా, ఎముకల శాస్త్ర నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్, పిల్లల వైద్యులు తోపాటు దాదాపు 35 మంది ఆసుపత్రి సిబ్బంది వచ్చిన పేషెంట్లకు ఉచితంగా బస్సు సౌకర్యంతో పాటు మజ్జిగ అందజేశారు, అంతకుముందు కౌటా సర్పంచ్ సోలంకి సుశీల బాబురావు, ఓని జాదవ్ జగదీష్ పటేల్, కిర్గుల్ సర్పంచ్ మాలిగాం సురేష్, మాజీ సర్పంచులు భోజనం పటేల్ సాహెబ్రావ్ పటేల్ సురేష్ తో పాటు మాజీ బీజీహెచ్ఎం రామచందర్ ప్రస్తుత హెచ్ఎం రాజయ్య నందీశ్వర యూత్ సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు రక్త పరీక్షలు చేసుకున్న వారికి ఏ వైద్యుని వద్ద వెళ్లాలి అని సులభ మార్గాన్ని స్వచ్ఛంగా చేయి పట్టుకుని వైద్యుని వద్ద పరీక్షలు చేయించి ఉచిత మాత్రలు ఇచ్చి వాహనంలో కూర్చుని పెట్టి గ్రామానికి తరలించారు దీనితో ఈ మేనేజ్మెంట్ చేసిన డాక్టర్ సంతోష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు దీనికి అహర్నిశలు కష్టపడి మాకు ఇంతటి వరకు దూర వారం తెచ్చినందుకు అంతే కాకుండా పేద నీరు పేద కుటుంబాలకు చెందిన వారు అనేక రోగాలతో సతమూర్తమవుతున్న వారికి ఇలాంటి బహత్తర కార్యక్రమం చేయడం సంతోష్ కు కితాబు ఇచ్చారు ఈ నేపథ్యంలో 1500 మంది ఓపి కాగా ప్రజల కోసం ప్రత్యేక క్యాంప్లను ఏర్పాటు చేసి శాంతియుతంగ ఉచిత మెగా వైద్య శిబిరాన్నీ నిర్వహించారు.

## లక్ష గులాబి పూలతో శ్రీ భద్రకాళి అమ్మవారికి అర్చన



**వరంగల్ ఈస్ట్, మార్చి 22 (జనంసాక్షి):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహటరీత్సవములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. నాల్గవ రోజు కార్యక్రమాలలో ఆదివారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జప హోమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ పులతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ రోజు లక్షపుష్పార్చన కార్యక్రమానికి కరీంనగర్ వాస్తవ్యులు, మైనింగ్ వ్యాపారవేత్తలు డా. శ్రీనివాస్- బాల జననీ దంపతులు వ్యవహరించారు. ఆదివారం కావడంతో భక్తులు సుదూర ప్రాంతాల నుండి ఆలయమునకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు సత్వర దర్శన ఏర్పాట్లు దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, పర్యవేక్షించారు.

## అడగగానే అంగన్వాడి కేంద్ర భవనాన్ని మంజూరు చేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్



**బాసర, (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడీ కేంద్ర భవనాన్ని అడగగానే కాదనకుండా మంజూరు చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కి గ్రామస్తులు అభినందించారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో స్థానిక బాసర గ్రామ యువకులు తో పాటు అంగన్వాడి టీచర్ లు గ్రామంలోని ఐదవ కేంద్రంలో అంగన్వాడీ భవనం లేక చిన్నపిల్లలకు బోధన అద్దె ఇంట్లో ఇబ్బందికరంగా ఉందని కావున అంగన్వాడి కొత్త భవనాన్ని మంజూరు చేయాలని ఆయనతో కోరగా వెంటనే పంచాయతీరాజ్ ఏఈ తో మాట్లాడి భవన నిర్మాణం మంజూరు చేయడం జరిగిందని గ్రామ యువకులు తెలియజేశారు. ఈ సందర్భంగా బాసర ఎస్సీ కాలనీ గ్రామ యువకులు శాసనసభ్యులు రామారావు పటేల్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐదవ అంగన్వాడి కేంద్రం టీచర్ అల్లం అరుణ, నాయకులు సాయినాథ్, కాలనీవాసులు వెంకట్, పిరాజీ, పాల్గొన్నారు.

# హాస్టల్స్ డైలీవేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలోని పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమ్మె కాలపు వేతనాలు చెల్లించి సమ్మె సందర్భంగా గిరిజన శాఖ మంత్రి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని వినతిపత్రాలు ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీవేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గిడ్డంగిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలోని పనిచేస్తున్న డైలీవేజ్,ఔట్సోర్సింగ్ వర్కర్ల కు గత ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వేసవి సెలవులు దగ్గర కావస్తున్న సందర్భంలో పెండింగులో ఉన్న వేతనాలన్నీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనిపై పై అధికారులకు పలుసార్లు విన్నవించిన బడ్జెట్ లేదని అంటున్నారని తెలియజేశారు. కాబట్టి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లోని హెడ్మాస్టర్లకు వార్డెన్లకు పెండింగ్ వేతనాలు చెల్లించుటకు వినతి పత్రాలు ఇవ్వనున్నామని తెలియజేశారు. అలాగే ఉదయం అల్పాహారాన్ని పిల్లలకు అందించే క్రమంలో బొండా బజ్జీలు చేస్తున్నటువంటి వరకర్లపై నూనె చిట్లి శరీరం మీద పడి పై జిల్లావ్యాప్తంగా అనేకమంది ఆసుపత్రిలో పాడిన పాలైనటువంటి ఘటన చనిపోయినటువంటి



ఘటనలు చోటుచేసుకున్నాయని, వర్కర్లకు ప్రాణాంతకమైన బోండా బజ్జి టిఫిన్లకు బదులు వేరే చేపించే విధంగా అధికారులు ఉత్తర్వులు జారీ చేసి వర్కర్లకు కాపాడుకోవాలనే బాధ్యత పై స్థాయి అధికారులదేనని అన్నారు. గతంలో చేసిన సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని,సమ్మె సందర్భంగా గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చుటకు యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లావ్యాప్తంగా ఉన్న వర్కర్లు అందరు కూడా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్స్ డైలీ వేజ్ ,ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అరిగెలకోటయ్య, కమల, జిల్లా కోశాధికారి మరపరాంబాయి,జిల్లా నాయకులు దిలీప్,జ్యోతి, శంకర్, లతా, పాల్గొన్నారు.

## జూనియర్ లకు ప్రమోషన్లు కల్పించాలి: ఐఎన్టీయుసీ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జూనియర్ లకు ఓవర్ మెన్ గా ప్రమోషన్లు కల్పించాలని ఐఎన్టీయుసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గడిపె చక్రపాణి, డిప్యూటి జనరల్ సెక్రటరీ రత్నం సమ్మిరెడ్డి లు కోరారు. ఐఎన్టీయుసీ ఆఫీసులో ఆదివారం వారు మాట్లాడుతూ మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఓసీ గనులలో ప్రమాదాలు జరిగితే సూపర్ వైజర్స్ ని బాధ్యులను చేయడం, వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఫ్లడే రోజున ఎన్-1పేరుతో ఫ్లడే లు కల్పించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిసి కూడా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, జ్యుడిషియల్ మించి పర్యవేక్షణ చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని తెలియజేశారు. జూనియర్ లకు 5సంవత్సరాలు దాటిన వారికి ఓవర్ మెన్ గా ప్రమోషన్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, ఓవర్ మెన్ మెడికల్ ఇన్వాల్డేషన్ కోసం వెళితే, వారిని జనరల్ మజ్దూర్ లుగా చేస్తున్నారని వీరికి సూటబుల్ జాబ్ అవకాశం ఉండి కూడా అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ భరత్, బ్రాంచి నాయకులు చేరాలు, గడ్డం సమ్మిరెడ్డి, గుర్రం మహేందర్, వసంతరావు, అప్పం రాములు, నాయకులు పిట్ సెక్రటరీ సమ్మయ్య, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.



# పారిశుధ్యం పై కరువైన పట్టింపు

**జగ్గయ్యపేటలో కంపు కొడుతున్న ఎస్సీ కాలనీ**

**భీమిని (జనంసాక్షి):** భీమిని గ్రామపంచాయతీ లోని జగ్గయ్యపేట గ్రామంలోని ఎస్సీ కాలనీ లో మురుగునీటి కాలువలు లేక ఇళ్లలోని నిరంత రోడ్లపైనే చేరి కాంపౌండ్ వెదజాలుతోంది. గ్రామ పంచాయతీ అధికారులు స్థానిక సర్పంచ్ పారిశుధ్ధంపై దృష్టి సారించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని కాలనీవాసులు కార్యదర్శి సర్పంచ్ తీరులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంపులోనే జీవనం సాగిస్తున్నామని రోగాలు ప్రబలి ప్రజలు రోకగ్రస్తులైన మాకేంటి లే అనే ధోరణిలో అధికారులు ఉన్నట్లుగా కనిపిస్తుంధీ. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు పారిశుధ్ధంపై ఎన్నో నిధులను వెచ్చిస్తున్న మురుగునీటి కాలువ నిర్మాణం చేయకపోవడంతో వర్షాకాలం అంతా కంపులోనే జీవనం సాగించామని కొత్త సర్పంచ్ తో అయినా కాలనీ బాగుపడుతుందని ఆశపడితే ఆశ నిరాశగా మిగిలిందని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు ఎన్నో మార్లు సంబంధిత కార్య దర్శి దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన ఇప్పటివరకు పరిష్కారం చూపలేదని ప్రజల జీవితాలు ఏమైనా మాకేంటి అనే ధోరణిలో పంచాయతీ అధికారులు ఉన్నట్లు కనిపిస్తోందని కాలనీవాసులు అంటు న్నారు దీనికి తోడు మిషన్ భగిరిత పైపులన్నీ మురికి నీటిలోనే మునిగి ఉన్నాయని ఈ నీటిని సేవించడం వల్ల కూడా ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. పంచాయతీ అధికారులు



అలసత్వం బీడీ పారిశుద్ధంపై దృశ్య సారించి కాలనీలో నెలకొన్న పారిశుద్ధాన్ని శుభ్రం చేసి మురుగినీటి ప్రవాహ సమస్యను పరిష్కరించాలని కార్యనివాసులు అంటున్నారు.

## తర్నంలో ఘోర అగ్నిప్రమాదానికి కొట్టం దగ్ధం



**నేరడిగొండ (జనంసాక్షి):** మండలంలోని తర్నం కే గ్రామంలో ఆదివారం సంభవించిన ఘోర అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. అనుకోకుండా మంటలు చెలరేగి క్షణాల్లోనే వ్యాపించి భీభత్సాన్ని సృష్టించాయి.ఈ ప్రమాదంలో పశువుల కొట్టం పూర్తిగా అగ్నికి ఆహుతయింది. మంటల ధాటికి వ్యవసాయ ఇతర విలువైన సామాగ్రిలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో గ్రామస్థులు మంటలను అదుపు చేసేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ అప్పటికే భారీ నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే ఇచ్చోడ నుంచి ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుని సిబ్బంది శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.మంటలను అదుపులోకి తీసుకు రావడంతో నివాసాలు ఉంటున్న ఇండ్లకు మంటలు వ్యాపించకపోవడంతో మరింత నష్టం తప్పింది. ఈ ఘటనలో రాజేందర్ రెడ్డి కొట్టం అగ్నికి పశువుల కొట్టాలు పూర్తిగా దగ్ధమయ్యాయి.ఈ అగ్నిప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టం ప్రాథమికంగా అంచనా వేసి,బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి సహాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ కరపత్ర ఆవిష్కరణ



**శాయంపేట ,మార్చి 22 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర గలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో మార్చి 27 శుక్రవారం రోజున సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. సీతారాముల కళ్యాణ కరపత్రాలను దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి, అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి, అడ్వకేట్ లెక్కల జలంధర్ రెడ్డి, చింతల రవిపాల్, ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం నుండి గ్రామంలో బైక్ ర్యాలీ, ఉదయం 10 గంటలకు తలంబ్రాలను తీసుకొని రావడం, ఉదయం 10:30 గంటలకు రామాయణంపై క్విజ్ కార్యక్రమం, సౌమిత్రి లక్ష్మణ చారి చే ధార్మిక ఉపన్యాసం, ఉదయం 11:30 విశ్వక్సేన ఆరాధన రక్షాబంధన్ పుణ్యావచనము, మధ్యాహ్నం 12.05 నిమిషాలకు శ్రీ సీతా రాముల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 1.30 లెక్కల లక్ష్మీ జలంధర్ రెడ్డి దంపతులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ,కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించగలరని చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దమారి సురేష్, కానుగుల నాగరాజు ,ఉప్పు రాజు, నాగరాజు, అనుకారి శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల హక్కుల సాధనకై ఐక్యం కావాలి

### పద్మశాలి సంఘం మీడియా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి



**స్టేషన్ ఘనపూర్, (జనంసాక్షి) :** చేనేత కార్మికుల హక్కుల సాధనకై రాష్ట్రంలోని చేనేత కార్మికులందరూ ఐక్యంకావాలని తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం మీడియా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలో తెలంగాణరాష్ట్ర పద్మశాలి సంఘం మీడి యా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి మాట్లాడు తూ ఈనెల 25న చలో హైదరాబాద్ కు పద్మశాలీ లు తరలిరావాలని, పద్మశాలి ఐక్యతనే సంఘం బలోపేతం అవుతుందని కార్మికులందరూ సమ న్వయంతో పోరాడాలని పద్మశాలీలు, చేనేత కార్మికుల ఐక్యత, హక్కుల సాధన కోసం, సమస్యల సాధన కోసం ఈనెల 25న బుధవారం హైదరాబా దులో జరిగే మహా ధర్నాకు చేనేత కార్మికులు పెద్ద ఎత్తునతరలిరావాలని తెలంగాణరాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. తరతరాల నుండి కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న చేనేత కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతి చేనేత కార్మికుడు ఐకమత్యంతో ఉద్యమించాలని కోరారు. ప్రభుత్వాలు మారిన కూడా నేతల బతుకులు మారడం లేదని ఆయ న ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ చేనేత కార్మికుల సమస్యలు చేనేత భరోసా, రుణమాఫీ సహకార ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

# సాగునీరు అందడంతో అన్నదాతల మోముపై ఆనందం

**కంచర్ల చెరువు ఆయకట్టు రైతుల ఆనందం**

**వరంగల్ ప్రతినిధి, (జనంసాక్షి):** కంచర్ల చెరువు ఆయకట్టు రైతులకు రెండు పంటలకు గ్యారెంటీగా సాగునీరు అందేలా కృషి చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా బలవంతపురంలో డిపిఎం 38 14 ఎల్ కాల్వ ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిబిఎం-38, 14ఎల్ ఎస్ఆర్ఎస్పీ మెయిన్ కెనాల్ వద్ద తూము ఏర్పాటు పనులు ఇటీవల మరమ్మతులు చేసి అన్నదాతలకు సాగునీరు అందేలా కృషి చేశామని ఎమ్మెల్యే అన్నారు.. వరంగల్ జిల్లా దుగ్గొండి మండల మల్లంపల్లి, చంద్రయ్య పల్లి, బల్వంతపురం గ్రామాల అన్నదాతలకు ఈ ఖరీఫ్ సీజన్లో సాగునీరు అందించడానికి తూము పనులను చేపట్టి రైతాంగానికి సాగునీరు అందేలా చర్యలు చేపట్టారు. చివరి ఆయకట్టు రైతు కూడా అధైర్య పడకుండా సాగునీరు అందించాలనే తలంపుతో 14 ఎల్ కాలువ ద్వారా రైతాంగానికి నీరు అందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.. దీంతో ఈ ప్రాంత రైతాంగానికి జలకలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్.రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ మాధవరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని తూము ఏర్పాటు చేసి సుమారు 300 ఎకరాల వ్యవసాయ భూమికి రెండు పంటల కు సాగునీరు అందనున్నట్లు వారు తెలిపారు. తూము ఏర్పాటైతే రైతులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని, వ్యవసాయ ఉత్పత్తి కూడా పెరుగుతుందని తెలిపారు.ఎన్నో ఏళ్ల తమ సాగునీటి కల నెరవేరుతున్న సందర్భంగా స్థానిక రైతులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి సర్పంచ్ బూర రాధిక



హేమచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంచార్జ్ ఒలిగే నర్సింగరావు, పార్వతమ్మ ఎర్ర యాదిరెడ్డి గ్రామ రైతులుతదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియంపై మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకెందుకు ఉలికి పాటు

- **బీఆర్ఎస్ జనగామ జిల్లా యువజన నాయకుడు కేసిరెడ్డి రాకేష్ రెడ్డి**



**స్టేషన్ ఘన్పూర్, (జనంసాక్షి) :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం పై మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకెందుకు ఉలికి పాటు అని బీఆర్ఎస్ జనగామ జిల్లా యువ జన నాయకుడు కేసిరెడ్డి రాకేష్ రెడ్డి ప్రశ్నించారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నందున మా నియో జకవర్గ పరిధిలో ప్రజలకు చేరాల్సిన ఆరు గ్యారెం టీల గురించి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీ యా లని కోరుతూ నిన్న కడియం చిత్రపటానికి గౌరవం గా మా పార్టీ కండువా కప్పి మహిళలు, పెద్దల తో, యువతతో కలిసి మా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేసే కార్యక్రమం చేపడి తే ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులకు ఉలికి పాటు ఎందుకని జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువ జన నాయకుడు కేసిరెడ్డి రాకేష్ రెడ్డి మండి పడ్డారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని సబ్బండ వర్గాలకు రావాల్సిన ఆరు గ్యారంటీలు, నియో జకవర్గ అభివృద్ధి విషయంలో కాకుండా మొక్కల గురించి మాట్లాడడం విడ్డూరమని మేము పార్టీ నాయకులుగా కడియం సార్ మీరు మన నియో జకవర్గంలోని మహిళలకు రావాల్సిన 2500 మహాలక్ష్మి పథకం గురించి, వృద్ధులకు ఇవ్వాల్సి న 4 వేల ఫించన్ గురించి, వికలాంగులకు బాకీ పడ్డ 6 వేల రూపాయల పింఛన్ గురించి, రైతు రుణ మాఫీ గురించి, రైతు భరోసా గురించి అడగా లని మా పార్టీ ఎమ్మెల్యే కడియంకు సూచనలు చేస్తే ఇక్కడున్న ఆలోచనలేని కాంగ్రెస్ నాయకుల కు అవసరం లేకున్నా అనవసరంగా రాద్దంతం చేస్తూ మాట్లాడడం సిగ్గుచేటని ఆయన మండిప డ్డారు. కడియం శ్రీహరి నీతికి, నిజాయితీకి, క్రమ శిక్షణకు మారుపేరని కాంగ్రెస్ నాయకులు భ్రమ పడి కడియం వారి కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నందున వారు భ్రమలో ఉండి కాంగ్రెస్ పార్టీలో చేరారని అనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న కడియంకు నమ్మిన పార్టీని వదిలి అధికార పార్టీ లో చేరేంత నీచమైన, సిగ్గుమాలిన వ్యక్తిత్వం కాదని రాకేష్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల తీరును తుర్పాల పట్టారు.ఒకవేళ కడియం పార్టీ మారినా రాజీనామా చేసి మళ్లీ గెలిచే దమ్మున, విలువలు న్న నాయకుడన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కండ్లకొచ్చిన పొరలను దాటుకుని కడియం శ్రీహరి రాజకీయాలను గమనించాలని సూచించారు. ఇకనైనా స్టేషన్ ఘనపూర్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులెవరైనా కడియం శ్రీహరికి మద్దతుగా మాట్లాడాలని అనుకుంటే తప్పక మీరు బిఆర్ఎస్ కండువావేసుకొని మాట్లా డాలని ఆయన హితబోధ చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు జనగామ యాదగిరి, రంగు హరీష్, వెన్న మాధవరెడ్డి, భూపతిరాజు, అశోక్ పాల్గొన్నారు.

# నేడు బిజెపి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి

- **అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి**
- **బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

**మంచిర్యాల ప్రతినిధి , (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారెంటీల వైఫల్యాల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు . ఆదివారం నాడు మంచిర్యాల పట్టణం లోని తాంద్ర పాపరాయుడు ఫంక్షన్ హాల్లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి హాజరై నాయకులను మరియు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేవుసోమవారం రోజున బీజేపీ ఆధ్వర్య ంలో రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది అని ఈ కార్యక్రమంలో జిల్లా నుండి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకు బీజేపీ పార్టీ పోరాటం చేస్తుంది అని తెలిపారు. రాబోయే రోజుల్లో మంచిర్యాల జిల్లాలో ఉన్న స్థానిక సమస్యల



పై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఓదెలు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కమలాకర్ రావు, జోగుల శ్రీదేవి, ఆకుల అశోక్ వర్ధన్ , పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవ వేడుక షెడ్డు కూల్చివేత

దస్తురాబాద్, మార్చి 22 (జనంసాక్షి) : మండలంలోని ఆకొండపేట గ్రామంలోని అన్ని కుల సంఘాలకు చెందిన యువకులు కలిసి గత 15 సంవత్సరాల క్రితం సంఘమిత్ర యూత్ ఏర్పాటు చేసుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని సంఘ మిత్ర యూత్ అధ్యక్షుడు నితీష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా గణపతి ఉత్సవ వేడుకలకు ప్రతి సంవత్సరం అడవికి వెళ్లి షెడ్డుకి కావాల్సిన కలపని తీసుకువచ్చి షెడ్డును ఏర్పాటు చేసి ఉత్సవాలను జరుపుకోవడం జరిగిందని, ఇటీవల కలపను తీసుకుని రావడం సరైన పద్ధతి కాదని అటవీశాఖ



అధికారుల సూచన మేరకు గ్రామంలోని హనుమాన్ ఆలయం సమీపంలో ఉన్న స్థలంలో ఇనుప స్తంభాలతో శాశ్వత గణపతి ఉత్సావ వేడుక కోసం రెండు లక్షల ఖర్చు పెట్టి షెడ్డుని నిర్మించుకున్నామని ఆయన తెలిపారు. దీనిపై కొందరు వ్యతిరేకించినప్పటికీ



గ్రామంలో చాలావరకు హనుమాన్ భక్తులు, దుర్గ మాత భక్తులు గణపతి భక్తులు సౌకర్యార్థం ఉపయోగపడు తుందని సంఘమిత్ర యూత్ సభ్యులు ఒక మంచి నిర్మాణం చేపట్టారని గ్రామ ప్రజలు కొందరు కొనియాడారు అని తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ భర్త మాత్రం దీనిని మొదటి నుండి వ్యతిరేకిస్తూ అధికారంలోకి రాగానే యూత్ సభ్యులపై ఒత్తిడి తెస్తూ ఆదివారం రోజున ఎవరు లేని సమయం చూసి పంచాయతీ కార్యదర్శి తో కలిసి గణపతి ఉత్సవ షెడ్డును ముక్కలు ముక్కలుగా చేసి గ్రామపంచాయతీ ఆవరణలో పడేయడం, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం బాధాకరమని సంఘమిత్ర యూత్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన సర్పంచ్ భర్త, పంచాయతీ కార్యదర్శి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని ఆయన అన్నారు.

## ప్రజల ప్రాణాలు తీస్తున్న బెల్టు షాపులు

ప్రశ్న ఉత్పన్నమవుతోంది ప్రజలు ఆరోపణలు చేస్తున్న విషయాలు వాస్తవమా అవాస్తవమా అనేది నిగ్గు తేల్చాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది మరి దీనిపై పోలీసులు స్పందిస్తారా లేక మామూలుగా తీసుకొని వదిలివేస్తారా అనేది 100 డాలర్ల ప్రశ్న. చిన్న గుడిపేట పరిస్థితి కాకుండా మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో ఇబ్బడి ముబ్బడిగా బెల్టు షాపులను నిర్వహిస్తూ ధనార్జన గేయంగా అమ్మకాలు సాగిస్తున్నారు ఒకటో రెండో మద్యం షాపులు ఉండటంలో తప్పులేదు కానీ ఇంటికో మద్యం బెల్టు షాపు ఉండడంతో ప్రజలు తాగుడుకు బానిసై కుటుంబాలు రోడ్డ పాలవుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి సరైన చర్యలు చేపట్టి మద్యం బెల్ట్ షాపులను నియంత్రించాల్సిన అవసరం అవశ్యకత ఎంతైనా ఉంది.

## పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్

- ఎమ్మెల్యే నాగరాజు

పర్వతగిరి మార్చి 23 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేదలకు పెన్నిధని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. నేడు పర్వతగిరి మండలానికి సంబంధించిన 83 మంది లబ్దిదారులకు రూ.83,09,628 (83 లక్షల 9 వేల 628) విలువ గల కళ్యాణలక్ష్మీ, షాధీ ముబారక్ చెక్కులను పర్వతగిరి మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం నందు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసి నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయం విచ్చేసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మీ పథకంలో భాగంగా నూతన వధూవరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందని అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న మోడల్ హౌస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట స్వామి, ఎంపీవో శేషు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచులు చిదురు శంకర్, మంజుల, గాడిపెల్లి మహేందర్, నరేష్, కనకయ్య, శ్రీనివాస్, మూడు లక్ పతి, కిషన్ నాయక్, శ్రీనివాస్, గాదుల రమేష్, విజయలక్ష్మీ, డెక్క సునీత, విజయ, ఉపసర్పంచ్ రాజు, దూదల మల్లన్న చైర్మన్ కారింగుల రాము, తో పాటు తదితరులు పాల్గొన్నారు...

## స్టార్టర్లు పైపులు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- గతంలో ఎన్నోసార్లు పోలీస్ స్టేషన్లో తెలియజేశాం
- పోలీసులు ఆనాడే వారిని మందలించి వెళ్లారు



స్టేషన్ ఘన్పూర్, మార్చి 21 ( జనం సాక్షి ) , చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామంలో సాదం కనకయ్య, సాదం రేణుక, సాదం అనిల్, ఈ ముగ్గురు కలిసి కృష్ణాజిగూడెం గ్రామంలో మా బావి దగ్గరికి వచ్చి దౌర్జన్యంగ అకారణంగా మా భూమిలోగా స్టార్టర్లు, పైపులు ధ్వంసం చేసి మా సొంత వ్యవసాయ భూమిలో వారి పశువులను కట్టేస్తూ ఇక్కడి నుండి తీయమని చెప్పగా, ఈ ముగ్గురు వ్యక్తులు మాపై దాడి చేస్తున్నారని సాధం రాజకుమార్ అన్నారు, ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ అనేక సందర్భాలలో గ్రామంలో కూర్చొని మాట్లాడి పెద్దమనుషుల సమక్షంలో ఒకరు జోలికి ఒకరు పోవద్దని చెప్పినా రు అయినా కనుకయ్య వారి కుటుంబ సభ్యులు వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, వారి తో మాకు ప్రాణ భయం ఉందని తెలియజేస్తూ, మా బావి దగ్గరికి రావద్దని బెదిరిస్తున్నారని వేడుకుంటున్నాం. గతంలో 6 నుంచి 7 సార్లు మోటర్లు కాలబెట్టినారు స్టార్టర్లు స్టార్టర్ డబ్బాలు పగలగొట్టినారు వారు ,మేము కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు కూడా విచారణ చేసి తప్పు చేసిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఇద్దరికి చెప్పి పంపించినా రని అన్నారు. ఇప్పటికీ కనకయ్య అనే వ్యక్తి మాకు 14 గంటల భూమి రికార్డు చేయాల్సి ఉంద ని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు , రెవెన్యూ అధికారులు తగు విచారణ జరిపి మా 14 గుంట ల భూమి మాకు ఇప్పించగలరని పోలీసులను వేడుకున్నారు.



## మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- ఎస్ఐ పోచంపల్లి సతీష్

చిట్యాల, మార్చి 22 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని కిరాణా షాపు యజమానులతో ఎస్ఐ పోచంపల్లి సతీష్ ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువకులకు ఎట్టి పరిస్థితుల్లోనూ గుట్కా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని ఎస్ఐ కఠినంగా ఆదేశించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు.నిబంధనలు అతిక్రమించి మైనర్లకు మత్తు పదార్థాలు లేదా పొగాకు ఉత్పత్తులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి కిరాణా షాపు యజమాని తమ షాపు వద్ద, పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇది నేరాల నియంత్రణకు, షాపుల భద్రతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడానికి వ్యాపారస్తులందరూ పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ 2 హేమలత,రామ్మోహన్, సంతోష్, దేవ సతీష్, పుల్లూరు సతీష్, కొండవత్తుల వెంకటేష్, చింతల కృష్ణస్వామి, తాటిపల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

# ఒంటి పూట బడులు ప్రైవేటు పాఠశాలకు వర్తించవా...!

- ఆ ప్రైవేటు పాఠశాల పై విద్యాశాఖ అధికారులకు అంత మమకారం ఎందుకో...
- ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాలు బేఖాతర్...

చెన్నారావుపేట, మార్చి 22 ( జనం సాక్షి): ఒంటిపూట బడులు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాలు ప్రభుత్వ పాఠశాలలకు తప్ప ప్రైవేటు పాఠశాలకు వర్తించవా... అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒంటిపూట బడులు నిర్వహించకుండా ఓ ప్రైవేటు విద్యాసంస్థ ప్రతిరోజు రెండు పూటల పాఠశాలను నడిపిస్తున్నా కూడా విద్యాశాఖ అధికారులు ఆ ప్రైవేటు విద్యాసంస్థ పై అంత మమకారం ఎందుకు చూపిస్తున్నారో అర్థం కావడం లేదని పలువురు బాహాటంగా ప్రశ్నిస్తున్నారు. వేసవి కాలం దృష్ట్యా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ నెల 16వ తేదీ నుండి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశాలను జారీ చేశారు.కాని చెన్నారావుపేట మండల కేంద్రంలో ఓ పేరుగాంచిన ప్రైవేటు విద్యా సంస్థ ఒంటి పూట బడులు నిర్వహించకుండా రెండు పూటలా పాఠశాలను నడిపిస్తూ అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ అటు ప్రభుత్వ ఇటు జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తుంది. ఈనెల 16వ తేదీ నుండి ఇప్పటివరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు రెండు పూటల యథావిధిగా పాఠశాలను నడిపిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. అంటే ప్రభుత్వ పాఠశాలలకు ఒక న్యాయం... ప్రైవేటు విద్యాసంస్థకు ఒక న్యాయమా... అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా ప్రైవేటు విద్యాసంస్థల్లో కూడా ఒంటి పూట బడులను నిర్వహించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయం పై మండల విద్యాశాఖ అధికారిని మానుపాటి పాపమ్మను వివరణ కోరగా మండల కేంద్రంలోని సిద్ధార్థ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒంటిపూట బడులను నిర్వహించకుండా



రెండు పూటల పాఠశాలను నిర్వహిస్తున్నారని నా దృష్టికి వచ్చిందని వెంటనే సిఆర్పి సంపత్ ను ప్రైవేటు పాఠశాలను సందర్శించి ఒంటిపూట బడిని నిర్వహించే విధంగా పాఠశాల యాజమాన్యానికి సూచించాలని కోరినట్లు తెలిపారు. నేడు సోమవారం తానే స్వయంగా పాఠశాలను సందర్శించి ఒంటిపూట బడి కొనసాగించే విధంగా ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పై విద్యాశాఖ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు.